క్లుప్తంగా

మల్లు భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

జడ్చర్ల: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు స్థానిక నేతాజీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా స్వాగతం పలికారు. నాగర్‌కర్నూల్ జిల్లా పర్యటనకు వెళ్తున్న భట్టివిక్రమార్క, ఎంపీ మల్లురవికు నాయకులు పూల బొకేలు ఇచ్చి పూలదండలు వేసి శాలువాలు కప్పి స్వాగతించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రబ్బానీ, మాజీ ఎంపీపీ నిత్యానందం, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రాజేందర్‌గౌడ్, అల్వాల్‌రెడ్డి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం చేయాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: మూడు దశాబ్దాలు సేవచేసి రిటైర్డ్ అయిన అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు వారికి రావలసిన ఆర్థిక ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారూఖ్ హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో రాష్ట ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సీఎం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు చెల్లించి న్యాయంచేయాలని కోరారు.

గోపన్‌పల్లిలో వైద్యశిబిరం

దేవరకద్ర: మండలంలోని గోపన్‌పల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సతీమణి కవిత ఈవైద్యశిబిరాన్ని ప్రారంభించారు. వందలాది మంది రోగులకు నిపుణులైన వైద్యులతో వైద్యపరీక్షలు చేయించారు. రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌రెడ్డి, దేవరకద్ర, కౌకుంట్ల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిల్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, నిర్వాహకుడు సురేందర్‌రెడ్డి, నాయకులు కోనరాజశేఖర్, గోవర్ధన్‌రెడ్డి, సయ్యద్ ఫారూఖ్, లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఆదిహన్మంతరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, జాఫర్, జ్ఞానేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

● దేవరకద్ర మండల కేంద్రంలో సంపత్‌కుమార్, ప్రేమ్‌కుమార్ స్మారకార్థం బాక్స్ క్రికెట్‌ను ఎమ్మెల్యే సతీమణి కవిత ప్రారంభించారు. యువత కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బాక్స్ క్రికెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

హెల్మెట్లు అందజేత



భూత్పూర్ : మూసాపేట మండలం జానంపేట గ్రామానికి చెందిన ఎం. శశిధర్ గౌడ్ ఆదివారం వివేకానంద జయంతి సందర్భంగా యువకులకు హెల్మెట్‌లు, దేవాలయాలకు రెండు ఆటోమెటిక్ ఎలక్ట్రిక్ గంటలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శశిధర్‌గౌడ్‌ను అభినందించారు.

టీచర్లకు సన్మానం

భూత్పూర్: మూసాపేట ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు చెందిన 2004–05బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఇరవై ఏళ్ల తర్వాత తమకు విద్యను బోధించిన గురువులను శాలువాలు, పూలమాలల వేసి ఘనంగా సన్మానించారు. సన్మానగ్రహీతల్లో గురువులు చెన్నకేశవులు, కృష్ణయ్య, సంగీతరాణి, గాయత్రి, శ్రీనివాస్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి ఉన్నారు. ఆనాటి జ్ఞాపకాలను వారు నెమరేసుకున్నారు. పూర్వ విద్యార్థులు ఎం. అంజనేయులు, వి.కృష్ణయ్య, బి.మహేందర్, బి.వెంకటేష్, దయాకర్‌గౌడ్, గణేష్‌గౌడ్, నాగరాజు, మల్లారెడ్డి ఉన్నారు.

ఆర్టీఏ సభ్యుడిగా సలీం

పాలమూరు: మహబూబ్‌నగర్ ఆర్టీఏ సభ్యుడిగా ఎం.ఎ సలీంను రాష్ట్రప్రభుత్వం నియమించింది. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో పనిచేసినందుకు ఆయన ఈ అవకాశం కల్పిస్తూ రాష్ట్ర రవాణా, బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియామక పత్రం జారీచేశారు. ఆర్టీఏ సభ్యుడిగా ఎన్నికైన సలీంను ఆదివారం ఆర్టీఓ రఘుకుమార్ నియామకపత్రం అందించి సన్మానించారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

మిడ్జిల్: మండలంలోని కొత్తపల్లి గ్రామ సమీపంలో శనివారం రాత్రి మోటార్‌సైకిల్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టగా ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. తిమ్మాజీపేట్ మండలంలోని ఆవంచకి చెందిన నాగేష్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. అతడిని 108లో జడ్చర్ల ఆస్పత్రికి తరలించారు.

పండుగ ఘనంగా జరుపుకోవాలి

నవాబుపేట: సంక్రాంతి పండుగను అందరూ ఘనంగా జరుపుకోవాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహాచారి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో 1145 మంది మహిళలకు చీరలు, 1098 మంది పురుషులకు లుంగీ తదితర దుస్తులు అందజేశారు. వ్యాపార సంఘం మండలాధ్యక్షుడు సుధాకర్‌చారీ, ఆంజనేయులు, నిరంజన్, చందు, నసీర్ పాల్గొన్నారు.



దేవరకద్ర మండలం గోపన్‌పల్లిలో వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సతీమణి కవిత



జడ్చర్లలో స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



దేవరకద్ర తహసీల్దార్ కార్యాలయ సమీపంలో ఉన్న వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



మహబూబ్‌నగర్ బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేస్తున్న ప్రతినిధులు

ఆదర్శం.. వివేకానందుడి జీవితం

ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు ఘన నివాళి
- నవాబుపేటలో స్వామి వివేకానందుడి విగ్రహావిష్కరణ
- క్రీడ, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు

సాక్షి నెట్‌వర్క్: స్వామి వివేకానంద జీవితం నేటి యువతకు ఆదర్శమని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, వివేకానందుడి అభిమానులు ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు నివాళులర్పించారు. నవాబుపేట మండల కేంద్రంలోని కొండాపూర్ చౌరస్తాలో స్వామి వివేకానంద విగ్రహాన్ని దుశ్యంత్‌రెడ్డి, విగ్రహదాత వెంకటయ్య ఆవిష్కరించారు. వెంకటయ్యను యువజన సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. పలుచోట్ల క్రీడా, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.



భూత్పూర్ చౌరస్తాలో వివేకానంద స్వామి విగ్రహానికి నివాళులర్పిస్తున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



కోయిల్‌కొండ చౌరస్తాలో వివేకానందుడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి



మహబూబ్‌నగర్‌లోని వీరన్నపేటలో మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్న దాతలు



నవాబుపేట మండల కేంద్రంలో వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు



మిడ్జిల్ మండల కేంద్రంలో వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మహబూబ్‌నగర్‌లో ఆర్అండ్‌బీ అతిథిగృహంలో వివేకానందుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీజీఓ నాయకులు

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

● ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ రూరల్: ప్రభుత్వం అమలుచేస్తున్న విద్యా పథకాలు, రాయితీలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మున్నూరుకాపు ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, క్రీడాకారులకు అవార్డులు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి తోడ్పాటు నందిస్తానని స్పష్టంచేశారు. విద్యార్థులను, క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. మున్నూరుకాపు కమ్యూనిటీహాల్ నిర్మాణానికి రూ. 25 లక్షలు మంజూరు చేస్తున్నానని ప్రకటించారు. విద్యానిధికి ఆసంఘం అధ్యక్షుడు దుంకుడు శ్రీనివాస్ రూ.4,141 చెక్కును ఎమ్మెల్యేకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, డీసీసీబీ వైస్ చైర్మన్ కోరమోని వెంకటయ్య, మున్నూరుకాపు ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడు బుక్క స్వామి, ప్రచారకార్యదర్శి గోపాల్, వెంకటేశ్వర్లు, నారాయణ, కృష్ణయ్య, రమేష్, చంద్రకాంత్, మురళీకృష్ణ, శశికళ, అరుణ, సునీత పాల్గొన్నారు.

ప్రైవేటు ఉద్యోగులకు ప్రభుత్వం అండ

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్) : ప్రైవేట్ రంగాల్లో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ప్రైవేట్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోమవెంకటేశ్, ఉపాధ్యక్షుడు జీవన్‌రెడ్డి, కోశాధికారి నరసింహారెడ్డి, జైపాల్‌రెడ్డి పాలొన్నారు.

అన్నివిధాలా అభివృద్ధి చేస్తా..

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక 3, 5, 17, 22వ వార్డుల పరిధిలో రూ.4.04కోట్ల విలువజేసే వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసి ఆయన మాట్లాడారు. ఆయా కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. స్వచ్ఛతలో మహబూబ్‌నగర్‌ను మొదటి స్థానంలో నిలపాలన్నారు. కౌన్సిలర్లు రామాంజనేయులు, కె.వనజ, ఎ.జంగమ్మ, వడ్ల రష్మిత, కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్‌కుమార్, కృష్ణకాంత్‌రెడ్డి, పాపారాయుడు, మధుసూదన్ రెడ్డి, అంజద్‌అలీ, హకీం, మోయిస్, ఫయాజ్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

సనావుల్లాఖాన్ పుస్తకాల ఆవిష్కరణ

స్టేషన్ మహబూబ్‌నగర్: సిరాజుల్ ఉలుమ్ మదర్సా సమీపంలోని ఎంఎస్ స్కూల్‌లో ప్రముఖ ధార్మికవేత్త మౌలానా సనావుల్లాఖాన్ ఉర్దూలో రచించిన 11 పుస్తకాలను శనివారం రాత్రి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబాని ఖుస్రోపాష, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. మౌలానా అమీరుల్లాఖాన్ ఖాస్మీ, డాక్టర్ ముజీబుర్ రెహమాన్ అతిఖ్‌నద్వి, హాఫిజ్ మహ్మద్ గౌస్ రషాది, ముఫ్తి మహ్మద్ ఫరూఖ్ ఖాస్మీ పాల్గొన్నారు.

ఓటమే గెలుపునకు సోపానాలు



మిడ్జిల్‌లో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి అల్వాల్‌రెడ్డి

మిడ్జిల్: క్రీడల్లో ఓటమే గెలుపునకు సోపానాలు అని, వీటిని సమానంగా స్వీకరించాలని జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి అల్వాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎంపీఎల్–15 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. పండుగ వేళ యువత ఒక చోట చేరి క్రీడలు నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. అలాగే వాడ్యాల్, చిల్వేర్ వెలుగోమ్ముల గ్రామాల్లో సైతం క్రికెట్ టోర్నీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ఐ శివనాగేశ్వర్‌నాయుడు, నాయకులు గౌస్, రాజారెడ్డి, రాజేశ్వర్, తిరుపతి, నిస్సార్, రాములు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ



కబడ్డీ విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

జడ్చర్ల టౌన్: శంకరాయపల్లి తండాలో ఆదివారం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులకు వార్డు కౌన్సిలర్ చైతన్య చౌహాన్ టీషర్టులను పంపిణీ చేశారు. తండాపెద్దలు గోపాల్‌నాయక్, బిచ్యునాయక్, తిరుపతినాయక్, మన్యం, కిషన్, సూర్యచౌహాన్ పాల్గొన్నారు.

● మాచారంలో మాజీ ఉపసర్పంచ్ రవి నిర్వహిస్తున్న సీఎల్ఆర్ క్రికెట్ టోర్నమెంట్–3ను మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

● మండలంలోని బండమీదిపల్లి యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను వీహెచ్‌పీ ఉపాధ్యక్షుడు జగ్‌పాల్‌రెడ్డి, మాతృశక్తి సంయోజక్ ప్రతినిధి లావణ్య ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామస్తులు నర్సింహా, రమేష్, మహేష్, రామకృష్ణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చిన్నారులకు ఆటల పోటీలు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: చిన్నారుల్లో క్రీడలపై ఆసక్తి, ప్రతిను వెలికితీయడానికి ఆదివారం జిల్లా కేంద్రంలో బాలకృష్ణయ్యగౌడ్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. ముఖ్యంగా కబడ్డీ, కుర్చీ, రన్నింగ్, చెంచాగోటి, డ్రాయింగ్ తదితర పది రకాల పోటీల్లో సుమారు 60మంది బాలబాలికలు పాల్గొన్నారు. కార్యక్రమానికి సీపీఎం, సీఐటీయూ నాయకులు ఆర్.రాంరెడ్డి, కిల్లె గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి, ఎ.రాములు, వీరాంజనేయులు, రాందాస్, పద్మ, సుశీల, ప్రశాంత్, చంద్రకాంత్, రాజ్‌కుమార్ హాజరయ్యారు.

క్రీడా టోర్నీలతో ఉత్సాహం



విన్నర్ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న ఎన్‌పీ.వెంకటేశ్ తదితరులు

● ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్‌పీ.వెంకటేశ్

మహబూబ్‌నగర్ క్రీడలు: వృత్తిరీత్యా బిజీగా ఉండే ఫోటో, వీడియో గ్రాఫర్లకు ఇలాంటి క్రీడా టోర్నీలు ఉత్సాహాన్ని నింపుతాయని ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్‌పీ.వెంకటేశ్ అన్నారు. ఉమ్మడి జిల్లా, మహబూబ్‌నగర్ పట్టణ ఫోటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పిల్లలమర్రిరోడ్డులోని క్రికెట్ మైదానంలో ఈనెల 8 నుంచి జరిగిన క్రికెట్ టోర్నీ ఆదివారం ముగిసింది. ఈసందర్భంగా టోర్నీలో విన్నర్‌గా నిలిచిన నాగర్‌కర్నూల్ జట్టుకు రూ.40వేలు, రన్నర్ కొత్తగూడెం జట్టుకు రూ.20వేల నగదు, ట్రోఫీలు ఎన్‌పీ వెంకటేశ్ అందజేసి మాట్లాడారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె.నరసింహ, ప్రధాన కార్యదర్శి హరీశ్‌కుమార్, కోశాధికారి బాలచందర్, పట్టణ గౌరవాధ్యక్షుడు నర్సప్ప, అధ్యక్షుడు అంజి యాదవ్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, కోశాధికారి గోపాల్, రాఘవులు, నలిగేశి లక్ష్మినారాయణ, రాములు, బాలయ్య, నుస్రత్, బాబా, ముఖ్తదీర్, సత్యం యాదవ్, వాజిద్, వెంకటేశ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

'మందా' మృతి దళితులకు తీరని లోటు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథ్ మృతి దళితులకు తీరని లోటని బీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య, ప్రధానకార్యదర్శి బాలశంకర్ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అరుంధతి ఉద్యోగ బంధు సేవామండలిని స్థాపించి దళితబహుజనుల కోసం ఆయన ఎంతో సేవ చేశారని కొనియాడారు.

ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఎస్సీ వర్గీకరణ చేయండి

మహబూబ్‌నగర్ రూరల్: ఎస్సీ వర్గీకరణను రాష్ట్రంలో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా అమలు చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహను ఎమ్మార్పీఎస్ (టీఎస్) దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాస్ కలిసి విన్నవించారు. ఆదివారం హైదరాబాద్‌లో మంత్రిని కలిసి ఎస్సీ వర్గీకరణ త్వరగా అమలు చేసేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ప్రకటించిన దళితుల సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు అంబేడ్కర్ అభయహస్తం పథకాన్ని ప్రారంభించి మాదిగలకు ప్రాధాన్యతమివ్వాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని శ్రీనివాస్ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు నరేష్, కృష్ణ, గోవర్ధన్ ఉన్నారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు



జడ్చర్ల టౌన్: సంక్రాంతి పురస్కరించుకుని విశ్వహిందూపరిషత్(వీహెచ్‌పీ) ఆధ్వర్యంలో మార్కెట్‌యార్డు ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. మొదటి బహుమతిగా రూ.5వేలను కౌన్సిలర్ నందకిశోర్‌గౌడ్ అందజేశారు. బీఆర్ఎస్ నాయకుడు కోనేటి మురళీ రెండో బహుమతిగా రూ.3వేలు, మూడో బహుమతిగా రూ.2వేలు ఇచ్చారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు రూ.500 చొప్పున అందజేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పి అధ్యక్షుడు అఖిల్‌రెడ్డి, న్యాయనిర్ణేతలుగా కిరణ్మయి, రాధిక, పద్మలీల వ్యవహరించారు. సాయంత్రం డిగ్రీ కళాశాల మైదానంలో యువకులకు పతంగుల పోటీలు నిర్వహించారు.